క్రిస్మస్ పండుగ సందర్భంగా .. సికింద్రాబాద్‌లోని పలు చర్చీలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.
సికింద్రాబాద్‌లోని సెయింట్ మేరీ చర్చి, వెస్లీ చర్చి, సెయింట్ అండ్రూస్ చర్చ్‌లు విద్యుత్ కాంతుల్లో సుందరంగ కనిపిస్తున్నాలు.

కంటోన్మెంట్ ఐదోవార్డు సంజీవయ్య నగర్ వీకర్‌సెక్షన్ కాలనీలో మిడ్‌వెస్ట్ ఇండియా హైస్కూల్‌లో మంగళవారం క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ప్రిన్సిపాల్ జూడ్ జోసఫ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకకు సామాజిక కార్యకర్త తేలుకుంట సతీశ్‌గుప్త హాజరై కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు పద్మ మల్లెల, మధు ముదిరాజ్, మాలతి, రాధ పాల్గొన్నారు.

- మారేడ్‌పల్లి

గ్యారీసన్ వెస్లీ చర్చిలో.. క్యాండిల్ ర్యాలీ

కంటోన్మెంట్ ఏడో వార్డు పరిధిలోని లాల్‌బజార్ గ్యారీసన్ వెస్లీ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ప్రెస్బిటర్ ఇన్‌చార్జి రాజేశ్వర్ సాల్మన్ ఆధ్వర్యంలో చర్చి సభ్యులతో కలిసి క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

- బొల్లారం

ఎమ్మెల్యే ఆదేశాలతో చెట్టుకొమ్మల తొలగింపు

బోయిగూడలో చెట్టుకొమ్మల తొలగింపు పనులు చేపట్టిన జీహెచ్ఎంసీ సిబ్బంది

బన్సీలాల్‌పేట్ : న్యూబోయిగూడలోని గొల్ల కొమరయ్య కాలనీలో చెట్టుకొమ్మలను సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలతో మంగళవారం జీహెచ్ ఎంసీ హార్టీకల్చర్ విభాగం సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ పర్యవేక్షణలో విద్యుత్ సరఫరా కొద్దిసేపు నిలిపివేశారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు మాట్లాడుతూ.. చెట్టుకొమ్మలు పెరిగాయని, బొంత పురుగులు ఇండ్లలోకి వస్తున్నాయని, తమ సమస్యను స్థానికులు ఎమ్మెల్యే తలసానికి తెలుపగానే వెంటనే స్పందించి అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ఎమ్మెల్యే తలసానికి గొల్లకొమరయ్య కాలనీ ప్రధాన కార్యదర్శి ఈ.నర్సింగ్‌రావు, కోశాధికారి వినోద్ కుమార్, మనీశ్ కుమార్, బస్తీ వాసులు ధన్యవాదములు తెలిపారు.

ఓయూ అంతర్ కళాశాలల హాకీ చాంప్ ఓవరాల్
టీమ్ చాంప్ అన్వరుల్ ఉలూమ్ డిగ్రీ కళాశాల

విజేతలతో హాకీ సంఘం కార్యదర్శి భీమ్ సింగ్
ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రాజేశ్ కుమార్

హైదరాబాద్, ఆట ప్రతినిధి, డిసెంబర్ 24 : ఉస్మానియా యూనివర్సిటీ అంతర్ కళాశాలల హాకీ చాంపియన్‌షిప్ ఓవరాల్ టీమ్ టైటిల్‌ను అన్వరుల్ ఉలూమ్ డిగ్రీ కళాశాల జట్టు సొంతం చేసుకున్నది. సికింద్రాబాద్ పీజీ కళాశాల జట్టు, ఏవీ కళాశాల జట్లు రెండు, మూడు స్థానాలను కైవసం చేసుకున్నాయి. సికింద్రాబాద్ జింఖానా మైదానంలో జరిగిన ఫైనల్స్‌లో అన్వరుల్ ఉలూమ్ డిగ్రీ కళాశాల జట్టు 5 - 0 గోల్స్ తేడాతో సికింద్రాబాద్ పీజీ కళాశాల జట్టు పై విజయం సాధించారు. విజేతలకు తెలంగాణ హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీఆర్.భీమ్ సింగ్, కోశాధికారి కల్యాణి సింగ్, ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేశ్ కుమార్ ఓయూ ఐయూటీ కార్యదర్శి కే దీప్లా ట్రోఫీని అందజేశారు.

ఒకరి మృతి

మారేడ్‌పల్లి, డిసెంబర్ 24 : ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చత్తీస్‌గఢ్‌కు చెందిన గిరిశ్ కుమార్ సింగ్ (45) మేస్త్రీ పని చేసుకుంటూ కొత్తూరులో ఉంటున్నాడు. 23న బొల్లారం రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. అయితే డబ్బులు లేకపోవడంతో పలువురి వద్ద అడుగుతుండగా..ఒక్కసారిగా కింద పడిపోయారు. వెంటనే రైల్వేసిబ్బంది 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి చూడగా అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. అనారోగ్య సమస్యలు. గుండెపోటుతో మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు ప్రాథమిక విచారణలో వెల్లడించారు. పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

ఫుట్‌పాత్ ఆక్రమణల కూల్చివేత

కూల్చివేతలను పరిశీలిస్తున్న అదనపు కమిషనర్ విశ్వప్రసాద్,
ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్

బొల్లారం, డిసెంబర్ 24 : కంటోన్మెంట్ పరిధిలోని డైమండ్ పాయింట్ ప్రధానంగా డిల్లీ పబ్లిక్ స్కూల్ ఎదురుగా, ఇంపీరియల్ గార్డెన్ నుంచి బోయిన్‌పల్లి మార్కెట్ వరకు ఇరువైపులా వెలిసిన పుట్‌పాత్, రోడ్డుకు ఇరువైపులా వెలిసిన అక్రమ కట్టడాలను వ్యాపారాలను మంగళవారం అదనపు కమిషనర్ విశ్వప్రసాద్, ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ పర్యవేక్షణలో కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ.. పుట్‌పాత్‌లు, రహదారులను ఆక్రమించి వాహనదారులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరిస్తున్న అక్రమ వ్యాపార సముదాయాలను తొలగించినట్లు తెలిపారు. కొన్నాళ్లుగా ఈ మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు చేయడంతో పాటు, యథేచ్ఛగా వ్యాపారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఈ కూల్చివేతల్లో ఏసీపీ శంకర్ రాజు, కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, సూపరిండెంట్ దేవేందర్, తిరుమలగిరి ట్రాఫిక్ సీఐ మధుబాబు, కార్ఖానా పోలీస్ సిబ్బంది, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్ల గౌరవం పెరుగుతుంది

అడ్డగుట్ట : ప్రభుత్వం కల్పించిన అవకాశంతో ట్రాన్స్‌జెండర్ల గౌరవం పెరుగుతుందని చిలకలగూడ ట్రాఫిక్ సీఐ సీహెచ్ శ్రీనివాసులు అన్నారు. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమితులైన ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు మంగళవారం మెట్టుగూడ ఆలుగడ్డ బావివద్ద విధుల్లో చేరి ట్రాఫిక్‌ను నియంత్రించారు. సీఐ శ్రీనివాసులు వారికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనను కల్పించారు.

విలీనసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకులు

ముషీరాబాద్ : సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జేవీ చలపతిరావు, పీఓడబ్ల్యూ జాతీయ నాయకురాలు సం ధ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో విలీన సభకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విప్లకారుల ఐక్యత, రెండేసి న్యూడెమోక్రసి పార్టీల విలీనంతో కొత్తతరహా పోరాటాలకు నాంది పలినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో అరుణ, అనురాధ, అ నసూయ, భారతి, శివబాబు, మల్లికార్జున్, యాదన్న. పి మహేశ్, నాగరాజు పాల్గొన్నారు.

గంగపుత్రులు కలిసి కట్టుగా ఉండాలి

సికింద్రాబాద్, డిసెంబర్ 24: గంగపుత్రులంతా కలిసి కట్టుగా ఉంటూ హక్కులను సాధించుకోవాలని ఆ సంఘం నాయకుడు రాచమల్ల కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. తార్నాక డివిజన్ పరిధిలోని మాణికేశ్వరినగర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్‌ను మంగళవారం సీతాఫల్‌మండిలోని ఆయన కార్యాలయంలో కృష్ణమూర్తి ఆవిష్కరించారు కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు ముఠా గణేశ్, మాణికేశ్వరి నగర్ గంగ పుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఫీ బకాయిలు ఇవ్వకపోతే సచివాలయాన్ని దిగ్బంధం చేస్తాం

రవీంద్రభారతి : నాలుగేండ్లుగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిల నిధులు విడుదల చేయాలని, లేదంటే సచివాలయాన్ని ముట్టడిస్తామని ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరసింహనాయక్ అన్నారు. మంగళవారం బషీర్‌బాగ్‌లో నరసింహనాయక్ మాట్లాడుతూ .. ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులతో జనవరి 8న ఇందిరాపార్కు వద్ద బీసీ సమర శంఖారావం నిర్వహించి ప్రభుత్వ మెడలు వచ్చుతామని హెచ్చరించారు. సచివాలయాన్ని , సిబ్బందిని దిగ్బంధం చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఇంటర్ డిగ్రీ, ఇంజనీరింగ్ ఇతర వృత్తివిద్య కోర్సులు చదువుతున్న12 లక్షల మంది విద్యార్థుల ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయపోవడంతో ప్రతి సంవత్సరం జరిగే వార్షిక పరీక్షలు రాయలేకపోతున్నారని, కోర్సులు పూర్తి అయిన ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారన్నారు. దీంతో పేద విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలను నిర్మిస్తామని చెప్పి మాట ఇచ్చి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీని విస్మరించారని చెప్పారు. ప్రభుత్వం కాంట్రాక్టర్లకు దోచిపెట్టకుండా రూ.5వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వైద్య విద్యార్థులకు మెరిట్ లిస్ట్‌ను విడుదల చేయాలి

సుల్తాన్‌బజార్ : రాష్ట్రంలో మంచి మెడికల్ కళాశాలల్లో సీట్లు పొందేలా వైద్య విద్యార్థులకు లోకల్ మెరిట్ లిస్ట్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ దువ్వూరు ద్వారకనాథ్‌రెడ్డి, సెక్రటరీ డాక్టర్ వి. శోక్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా నీట్, పీజీ కౌన్సిలింగ్ 2024-25కి సంబంధించి ఇండియా కో టాలో రెండు రౌండ్లు పూర్తయ్యాయని, కానీ మెరిట్ లేకపోవడంతో తెలంగాణ రాష్ట్ర వైద్య విద్యార్థులు కనీసం రాష్ట్రంలో మంచి వైద్య కళాశాలల్లో సీట్లు పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు.ఈ క్రమంలో డిసెంబర్ 27న ఆల్ ఇండియా కోటా లో 3వ రౌండు దేశ వ్యా ప్తంగా జరుగుతు న్నాయని అన్నారు. లోకల్ మెరిట్‌తో తెలంగాణలో సీట్లు పొం దేలా వైద్య విద్యార్థులకు లోకల్ మెరిట్ లిస్టును విడుదల చేసి ఆదుకోవాలని కా ళోజీ హెల్త్ యూనివర్సిటీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

పుస్తక ప్రియులతో.. సందడిగా బుక్‌ఫెయిర్

' పుస్తక స్ఫూర్తి కార్యక్రమం ' సాహితీవేత్త హెచ్ఆర్ కార్యక్రమంలో హెచ్ఆర్‌కే , యాకూబ్

చిక్కడపల్లి, డిసెంబర్ 24: ఇందిరాపార్క్ సమీపంలోని కళాభారతి ఎన్టీఆర్ స్టేడియంలో 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ వేడుకగా కొనసాగుతున్నది. మంగళవారం పెద్ద సంఖ్యలో పుస్తక ప్రియులు సందర్శించారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ వేదికగా ' పుస్తక స్ఫూర్తి కార్యక్రమం ' సాహితీ వేత్త హెచ్ఆర్‌కే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడతూ.. టెడ్ అలెన్, సిడ్నీ అలెనై రాసిన డైలెక్టికల్ మెటీరియలిజం (గతార్కిక భౌతికవాదం) తనను నా బయటి ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడిందన్నారు. నన్ను బాగా ప్రభావితం చేసిన మరో పుస్తకం రెక్క విప్పిన రెవల్యూషన్ అని తెలిపారు. సాహితీ వేత్త శాంతి ప్రబోధ మాట్లాడుతూ.. తనకు నచ్చిన పుస్తకం రైలు బండి అని తెలిపారు. కార్యక్రమంలో సాహితీవేత్త వెల్దండి శ్రీధర్, అరుణాంక్ లత, చందు శివన్న, పిల్లల మర్రి రాము, బుక్ ఫెయిర్ అధ్యక్ష, కార్యదర్శులు యాకూబ్, ఆర్.వాసు, ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి సూరిబాబు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ..

దేవుపల్లి వెంకటేశ్వరరావు రాసిన ' ది హిస్టరీ ఆఫ్ తెలంగాణ పీపుల్స్ ఆర్మ్డ్ ఫోర్స్' పుస్తకాన్ని ప్రముఖ రచయిత నికిలేశ్వర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బుక్ ఫెయిర్ అధ్యక్షుడు కవి. యాకూబ్, జి.సత్యనారాయణ రెడ్డి, కె.వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. దైద వేములపల్లి దేవేందర్ రచించిన 'తొండము'' తొలి తెలంగాణ దళిత కావ్యం ఆవిష్కరణ సభ నిర్వంచారు. కవి గుడిపల్లి నిరంజన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుంకిరెడ్డి నారాయణ రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రెవరెండ్ డి.ఎన్.పురుషోత్తం,పూర్ణచందర రాజు, కోయ కోటేశ్వర రావు, కొమ్ము రజిత, వెల్దండి శ్రీధర్, సంగిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నువ్వెళ్లిన దారిలో.. పుస్తకావిష్కరణ

ముషీరాబాద్, డిసెంబర్ 24 : ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న పుస్తక ప్రదర్శనలో భాగంగా మంగళవారం జి.ఎన్.సాయిబాబా స్ఫూర్తి కవిత్వం నువ్వెళ్లిన దారిలో.. పుస్తకావిష్కరణ సభ జరిగింది. వైష్ణవి శ్రీ సంపాదకత్వంలో వెలువడిన పుస్తకాన్ని సాయిబాబా సహచరి ఎ.ఎన్ వసంత కుమారి ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ.. తారతమ్యాలు లేని సమాజాన్ని నిర్మించాలని సాయిబాబా కలలు కన్నారన్నారు. గుడూరు సీతామహాలక్ష్మి అధ్యక్షత వహించగా అరణ్య కృష్ణ, ఎన్. వేణుగోపాల్ పాల్గొన్నారు.

నువ్వెళ్లిన దారిలో.. . పుస్తకాన్ని ఆవిష్కరించిన వసంత కుమారి

27న 'అరుణిమ జీవిత గాథ' పుస్తకావిష్కరణ

రవీంద్రభారతి : ఉమెన్స్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో డాక్టర్ సంధ్య విప్లవ్ రచించిన 'అరుణిమ జీవిత గాథ' పుస్తకావిష్కరణ సభ 27 ఎన్‌టీఆర్ స్టేడియంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో సాయంత్రం 4 గంటలకు ఆవిష్కరిస్తున్నామని రచయిత డాక్టర్ సంధ్య విప్లవ్ అన్నారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం స్ఫూర్తి నిచ్చిందని, ఉద్యమ స్ఫూర్తితోనే రచయితగా మారనన్నారు. తాను రచించిన త్రికాల చారిత్రాత్మక నవలను కూడా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దీనికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు, పీఓడబ్ల్యూ సంధ్య, కోయా కోటేశ్వరరావు, సభ అధ్యక్షుడిగా విజయ భండారి విచ్చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరినాథ్‌చారి పాల్గొన్నారు.

గో మాతను ప్రేమించాలి

కాచిగూడ : ప్రతి ఒక్కరూ గో మాతను ప్రేమించాలని తెలంగాణ బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్ లక్ష్మణ్‌రావు పిలుపునిచ్చారు. గో మాతను రాష్ట్ర మాతగా ప్రకటించాలని కోరుతూ మంగళవారం లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో కాచిగూడ శ్యామ్‌బాబా మందిర్‌లో సంతకాల సేకరరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గోవులను సంరక్షించుకోవడానికి బాధ్యతగా కృషి చేయాలని, గోవుల సంరక్షణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తెలంగాణ బజరంగ్ సేన కృషి చేయనున్నట్లు వెల్లడించారు. గో మాతను 'మధర్ ఆఫ్ ది నేషన్'గా గుర్తించడానికి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘటన్ మంత్రి సురేందర్ సురానాజీ, సంజయ్ కుమార్, శ్రీనివాస్‌గుప్తా, వినయ్‌తివారీ, మనోజ్, రామేశ్వర్‌మిశ్రా, గోవింద్ ఇండోరియా, ప్రియాచారి, రంజిత్‌సింగ్, భవాని, కిరణ్, నరేశ్, రాందాస్‌అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌కేఆర్ విద్యార్థులు ఆయుష్ సందర్శన

సైదాబాద్: సైదాబాద్ గడ్డి అన్నారంలోని ఆయుర్వేద వైద్య విధాన పరంపర సంస్థ (ఆయుష్)ను నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ మెడిసిన్ (న్యూఢిల్లీ) ఆదేశాల మేరకు సంస్కార్ 2024-25 కార్యక్రమంలో భాగం గా మంగళవారం డాక్టర్ బీఆర్‌కేఆర్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల పీజీ విద్యార్థులు సందర్శించారని ఆయుష్ సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ జి.పి. ప్రసాద్ తెలిపారు. బీఆర్‌కేఆర్ కళాశాల డాక్టర్ జ్ఞానేశ్వరి, ప్రొఫసర్ డాక్టర్ అరుణ, విశ్వనాథ్‌తోపాటు 35 మంది పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.